



సినిమా వార్తలు మాత్రమే చదివే ఆ పూరి కాలేజీ కుర్రాళ్ళు పొరపాటున ఆ వార్త కూడా చదివారు. అంతే.

ఆ కాలేజీ లెక్చరర్ల ఇంట్లో పనిచేస్తున్న పని మనుషు అందరిచేత బలవంతంగా రాజీనామా చేయించారు.

ఆ మర్నాడే—

'ఆదెమ్మ స్వీపింగ్ సెంటర్' దగ్గర లాఠీ చార్జీ జరిగింది. అవును మరి, సీట్లకోసం పోట్లాట! పూరీ కాలేజీ కుర్రాళ్ళంతా అక్కడే ఉన్నారు కాబట్టి కొత్త సినిమా వచ్చిన సినిమా హాలు కూడా వెలవెలబోతూంది. అక్కడికీ ఆదెమ్మ రాత్రి తరగతులను నడుపుతానని వాగ్దానం చేసింది. అయినా రద్దీ తగ్గడం లేదు. దొమ్మీ జరుగుతూనే ఉంది. అంట్లు తోమడంలోని కొత్త పద్ధతులతో బాటు చింతపండు, కచ్చికపొడి, ఘనక ఏ యే పాళ్ళలో ఎలా కలపాలో కూడా ఆదెమ్మ చెపుతుంది కాబట్టి ఆ మూడు వస్తువులు నల్లబజారులోకి అప్పుడే వెళ్ళిపోయాయి! చీపురు పట్టుకోవడంలోని వివిధ పద్ధతులు, ఏ నేలమీద ఏ చీపురు వాడాలో, కళ్ళాపు ఎలా చల్లాలో, తడి గుడ్డ పెట్టేటప్పుడు గుడ్డలో ఏ యే పాళ్ళలో నీళ్ళుండాలో, ముగ్గుతో ముగ్గు లెలా పెట్టాలో, సుద్దముక్కతో ముగ్గులెలా పెట్టాలో చెపుతుంది. పిండి రుబ్బడంలాంటివి కూడా ఫ్రీగా చేసి చూపుతుంది కుర్రాళ్ళకు!

ఆదెమ్మ మొగుడు, యూనివర్సిటీ మాజీ గార్డెనర్ అప్పలస్వామి 'గార్డెనింగ్ సెంటర్' ఒకటి పక్కనే తెరిచాడు. మొక్కలెలా నాటాలి, పేడ ఎరువులు ఏ యే పాళ్ళలో కలపాలి, ఎపుడెపుడు నీళ్ళు పోయాలి, కలుపు మొక్కలు ఎలా తీయాలి అనే వాటి మీద కాలేజీ కుర్రాళ్ళకు ట్రయినింగ్ ఇస్తున్నాడు.

---

పివ్వళ్ళ సూర్య ప్రకాశరావు

---

ఆదెమ్మ పిన్నికూతురు పైడమ్మ 'బేబీ సిటింగ్ సెంటర్' అక్కడే తెరిచింది. ఇంటి పిల్లల్ని ఎలా ఎత్తుకోవాలి, అసలు ఇబ్బంది పిల్లల్ని గిల్లి దూరంగా ఏమీ తెలియనట్టు ఎలా వెళ్ళాలి, వాళ్ళు ఏడ్చిన వెంటనే పెద్దవాళ్ళు చూస్తూండగా పరుగెత్తుకు వెళ్ళి ఎలా ఎత్తుకోవాలి, అప్పుడు రెడీగా జేబులో ఉండవలసిన బుల్లి బుల్లి బిస్కెట్లు చాకలెట్లు ఎటువంటివి, చంటిపిల్లల ఏడుపులోని రాగాలాపనలు ఎన్ని విధాలు, చీమిడిముక్కులు ఎలా శుభ్రం చేయాలి, చంటిపిల్లలు ఒకటికీ, రెంటికీ వెళ్ళినపుడు ఏడుపురాకుండా చంటిపిల్లల్ని ఎలా మొట్టాలి మొదలైన టెక్నిక్‌లమీద పైడమ్మ లెక్చర్లు ఇస్తుంది. అంతటితో ఆగక అంతవరకూ అమెరికాలో రీసెర్చి చేస్తున్నానని పోజుకొట్టుతూ, బేబీ సిటింగ్ చేసివచ్చిన ఆ పూరి చెయిర్మన్‌గా రమ్మాయిచేత వారానికోసారి ఎక్స్‌ట్రా సూపర్‌విజన్ కూడా చేయిస్తుంది!

వాణిజ్య ప్రకటనలకు

ఆంధ్రప్రభ

ఉత్తమ సాధనం

మీకు బేబి/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే విరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోషనివారణ నిపుణులు. ఉచిత వివరములకు

శ్రీ నాగార్జునమూలికకుటీరం

రెల్వే సేషన్‌వద్ద, రామాలయం వీధి,

తెనాలి - 2

ఏజంట్లు కావలెను



నెల 1 కి రు 800/—లు లేక కమిషను మీద ఆశ్చర్యకరమైన జపాన్ మాడెల్ "షార్ప్" కెమెరా అమ్మకమునకు ఏజంట్లు కావలెను. 120 ఫిలిం మీద రంగు లేక నలుపు/తెలుపులో 16 చిత్రములు తీయును. వెల రు. 58/— పోస్టేజి ఉచితము. 2 సంవత్సరములు గ్యారంటీ ఇవ్వబడినది. అనుభవము అవసరం లేదు. ఉచిత నిబంధనలకు మరియు శాంపిల్‌కు నేడే వ్రాయండి.

**PRINCE AGENCIES**
**(Regd.)**
**18, Darya Ganj, New Delhi-110 002**

ఆ పూళ్ళో పోస్టల్ ఆర్డర్లు అసలు దొరకడం లేదు. "కాకా పట్టుటకు కోటి మార్గములు ! సులభపద్ధతిలో ఎలా కాకాపట్టాలో తెలుసుకోవాలని ఉందా ? వివరములకు మూడు రూపాయల పోస్టల్ ఆర్డరు జతపరుస్తూ మాకు రాయండి. స్వయంగా వచ్చి టెక్నిక్‌లు తెలుసుకోదలచిన వారికి హాస్టలు వసతి కలదు. రండి, త్వరపడండి!" అన్న పత్రికల్లో పిలుపు విని కుర్రాళ్ళు ముందుకు ఉరికారు.

ఏ ఆసనం వేస్తూ, ఏ నమస్కారం ఎపుడు ఎక్కడపెడితే అవతలి మాస్టారు మన జేబులో పడతాడో అని ఆ పూళ్ళో కొత్తగా వెలిసిన 'మెడిటేషన్ సెంటర్'లో (సూర్య) నమస్కారాలు చేస్తూ ఆసనాలు వేయడం నేర్చుకుంటున్నారు కాలేజీ కుర్రాళ్ళు. అమ్మాయిలు మాచింగ్ డ్రెస్సులలో అలంకరించుకుని కుర్ర లెక్చరర్ల మతులు పోగొట్టి మార్కులు కొట్టేయాలని ఫాన్సీ షాపుల మీద, బట్టల కొట్టులమీద దాడి చేస్తున్నారు. కలవారి కుర్రాళ్ళు స్కూటర్లు ఎలా కడగాలో కూడా నేర్చుకుని, అసక ప్రిన్సిపల్‌గారి కారెలా నడపాలా అని ఆలోచిస్తున్నారు.

పుస్తకంలో ఒక చాప్టరు చెప్పి, ఒక పేరాలో పరీక్ష పెడితే అడిగేనాథుడు లేడు కాబట్టి కొంత మంది లెక్చరర్లు సైడ్ బిజినెస్‌లు మొదలుపెట్టి, 'బిజినెస్ మానేజిమెంట్' పోస్టల్ డిప్లొమాకోసం అప్లయి చేసేశారు.

అపుడే ఆ వార్త చదివిన ఒక లెక్చరరుగారు నవ్వుతూ ఇంటికి పరుగెత్తుకు వచ్చి, పెళ్ళాన్ని సంతోషంతో గాలిలోకి ఎత్తి "నీవు ఇంక పిల్లవాడి రియాక్షన్‌లు వస్తున్నాయని కంప్లెయింట్ ఇవ్వవలసిన అవసరంలేదు. తెలుగు దేశంలో విద్యా విధానంలో ఏ పద్ధతి ఎపుడు ప్రవేశపెట్టి ఎపుడు ఎత్తేస్తారో తెలియదు. ఇద్దరు లేక ముగ్గురు పిల్లల్ని ఈ పద్ధతి అమలులో ఉండగనే కనేద్దాం. అర్జెంటుగా నాకో బుజ్జిబాబుని కాని, బుజ్జిపాపని కాని ఇచ్చేయ్, బుజ్జీ !" అని పెళ్ళాన్ని బలవంతం చేస్తున్నాడు.

"నీవు భయపడకు. నీ కష్టాలు గట్టెక్కే రోజులు వచ్చాయి. ఇంటిముందు ఒక కుర్రాడు, ఇంటివెనక ఒకడు, వంటింట్లో ఒకడు, మధ్య గదిలో మరొకడు, బెడ్‌రూంలో...."అని నాలిక కరుచుకున్నాడు.

"నీకు తెలియదు, అతా ! ఆ మాట గుర్తుకు వచ్చినపుడల్లా ఒళ్ళు రగిలిపోతుంది. అదే— ప్రొఫెసరుగారి భార్య ఒకసారి ఏమన్నదో తెలుసా?

'అరగంటనుంచి మరచెంబు సరిగ్గా తోమలేని వాడివి—గోల్డ్ మెడల్ ఎలా వస్తుందనుకున్నావ్' అని కళ్ళెర్ర చేసింది. పద్దవాడెపుడూ చెడ్డవాడు కాదని ఎలాగో నోరు మూసుకుని, మెడవంచి పనిచేసి గోల్డ్ మెడలు తెచ్చేసుకున్నాను. ఆనాడు యూనివర్సిటీలో చేశాను. ఈనాడు అవకాశం వచ్చిందికదా—చేయించుకుంటాను. ఎవ డడ్డం వస్తాడో చూస్తాను" అని శపథం పట్టాడా కాడిస్ట్ లెక్చరర్ !

జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసువారు చంకలు కొట్టుకున్నారు. ఇపుడు కాలేజీలో ఉన్న 'మా కులపోళ్ళు' ఎంతమంది అని ఏ లెక్చరర్ని అడిగినా, ఏ స్టూడెంట్‌ని అడిగినా టక్కున చెప్పేయగలడు. ఎలక్షన్ కమిషన్‌వారి పని కూడా సులువైంది. శ్రమలేకుండా ఏ టర్ములో ఎంత మందో ఏ "కులపెద్ద"ని అడిగినా కాలేజీలో చెప్పగలరు.

'ఎగ్జామినేషన్స్ ఇన్స్యూరెన్స్ కంపెనీలు' కుక్క గొడుగుల్లా లేచిపోయాయి ఆ పూళ్ళో. కాలేజీల్లో క్వెశ్చన్ పేపర్లు సంపాదించడం (మాస్టారి చేతిరాతైతే ఒక రేటు, టైపుకి ఇంకొక రేటు, సైక్లోస్టయిల్డ్‌కి మరో రేటు ), కాపీ కొట్టేటపుడు కుర్రాళ్ళకు పుస్తకాలు, స్లిప్పులు అందివ్వడానికి ఒక రేటు, ఆన్సర్లు బయటినుంచి మైకులో చెప్పేందుకు ఒక రేటు, లెక్చరర్ల ఇళ్ళకు వెళ్ళి ఆన్సర్లు వ్రాయడానికి వ్రాసిన ఆన్సరు షీట్స్‌ని మార్చడానికి, బుడ్డికొట్టే మాస్టార్లకు బుడ్డి కొట్టించడానికి, సదరు గుమాస్తాల కయ్యే సాదరు ఖర్చులు అన్ని రేట్లు కలుపుకుని 'ప్రీమియమ్'లు చాలా చౌకగా నిర్ణయించారు. మినిమమ్ ప్రీమియమ్ ఒక సినిమా టికెట్ విలువ మాత్రమే ! సినిమాకు వచ్చినపుడల్లా కుర్రాళ్ళు ప్రీమియమ్ కట్టాలన్నదే ఇన్స్యూరెన్స్‌వారి ప్రాథమిక సూత్రం (వారానికి ఏడు తక్కువకాకుండా సినిమాలు కుర్రాళ్ళు చూస్తారన్న సంగతి 'సినిమా వీధి'లో ఉన్న ఇన్స్యూరెన్స్ వాళ్ళకు తెలుసునేమో ? )

దెబ్బలు పైకి కనిపించకుండా పోలీసువాడు ఒళ్ళంతా కుళ్ళబొడిచినట్టు ఈ పద్ధతే అమల్లోకి వస్తే లెక్చరర్లు కాలేజీ కుర్రాళ్ళను కుళ్ళ బొడుస్తారు కాబట్టి మానసిక గాయాలకు చికిత్సకోసం క్లినిక్స్ అపుడే తెరుచుకున్నాయి.

విద్యాలయాలో విద్య పూజ్యమైపోయి నిజంగా వట్టి ఆలయాలుగా మారిపోయాయి. ముడుపులు చెల్లించుకోవడం, మాస్టార్ల గోత్రాలు కనుక్కొని సహస్రనామార్చనలు చేయడం, స్తోత్రపాఠాలు వల్లించడం కాలేజీలో ఎక్కువైపోయింది.

"వెట్టిచాకిరీ వర్ధిల్లాలి ! కాలేజీల్లో వెట్టిచాకిరీకి సుస్వాగతం !!" అని కొంతమంది కుర్రాళ్ళు నినాదాలు చేస్తూంటే—

"వెట్టిచాకిరీ నశించాలి ! వెట్టిచాకిరీ —వెనక్కివెళ్ళిపో !!" అని మంతమంది కుర్రాళ్ళు జెండాల పట్టుకుని ఆ పూళ్ళో పూరేగింపు జరుపుతున్నారు

యూనివర్సిటీ కుర్రాళ్ళను నిర్వీర్యం చేసిన దరిమిలా, యూనివర్సిటీలలో నిర్మూలించబడుతున్న ఆ వ్యాధి కాలేజీలో అమాయకులైన పిల్లలకు కూడా సోకుతున్నందుకు చదువుల తల్లి మదిలో దిగులుచెంది మంచమెక్కింది.

ఇంతకూ ఆ కాలేజీ కుర్రాళ్ళూ, లెక్చరర్లూ చదివిన వార్త ఏమిటో ?

'ఇంటర్నల్ ఎసెస్‌మెంట్ అనే పద్ధతి. కాలేజీల్లో —ా పెడతారట !'

బహు రాక్ !! ★